కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 08, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు

# పూర్తి చేయాలి

### సత్తుపల్లి, పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి..

### సీతారామ ఎత్తిపోతల పథకంపై ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి తుమ్మల

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:

**ఈ ఏడాది మే నెలాఖరు** కల్లా సీతారామ కాలువల పనులు అన్నీ పూర్తి చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్ష సందర్భంగా సీతారామ పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగు నీరందించే ఉద్దేశంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్షించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారవు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. అనుకున్న స్థాయిలో పనుల్లో వేగం పెంచితే ఈ ఏడాదిలోనే వైరా ప్రాజెక్టు, లంకా సాగర్, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు లక్షా 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా పనులు పూర్తి చేయాలి. ఇప్పటికే ప్రాజెక్టుకు సుమారు రూ.7500 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కు సంబంధించి మూడు పంప్ హౌజ్ లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఏన్కూరు వద్ద లింకు కెనాల్ పనులకు టెండర్లు పూర్తి చేసి మిగతా 2లో..

## ప్రపంచ ఆరోగ్య సలహాదారుగా

# ఖమ్మం జిల్లా వాసి

ఖమ్మం, జనవరి 07:

**ఖమ్మం పట్టణవాసికి** అరుదైన గౌరవం దక్కింది. నగరానికి చెందిన ఐఏఎస్ అధికారి అడపా కార్తీక్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆసియా విభాగంలో సలహాదారుగా నియమితులయ్యారు. ఎంబీబీఎస్ పూర్తి చేసిన కార్తీక్ 2007లో ఐఏఎస్ టాపర్‌గా నిలిచారు. అనంతరం పంజాబ్ కేడర్‌కు వెళ్లి అంచెలంచెలుగా ఎదిగాడు. ప్రస్తుతం అక్కడే ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి హెూదాలో విధులు నిర్వహిస్తున్నారు. మిగతా 2లో..





## తెలంగాణపై నిజంగా ప్రేమ ఉంటే

# సోనియాపై పోటీ చేయొద్దు

- తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని ఈ విధంగా తీర్చుకుందాం
- బిజెపి, బీఆర్ఎస్ కుమ్మక్కవ్వడం వల్లే కాళేశ్వరంపై చర్యలు లేవు
- బిజెపి నోటికొచ్చినట్టుగా బాధ్యత లేకుండా మాట్లాడటం సరికాదు
- పారదర్శకంగా జవాబుదారీగా ప్రజాపాలన అందిస్తున్నాం
- చిన్నా భిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం..

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

**"తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన** సోనియా గాంధీని మన రాష్ట్రం నుంచి పార్లమెంటు స్థానానికి పోటీ చేయాలని కోరినాము. సోనియా గాంధీ పోటీ చేసే పార్లమెంటు స్థానం నుంచి తెలంగాణపై నిజమైన ప్రేమ ఉన్న ఏ పార్టీలు పోటీ చేయొద్దు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని ఈ విధంగా తీర్చుకోవాలని" డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. డిప్యూటీ సీఎం హెూదాలో తొలిసారిగా స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి ఆదివారం భట్టి విక్రమార్క దంపతులు వచ్చారు. వారి వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న బట్టి విక్రమార్క తల్లిదండ్రులైన అఖిలాండ దాసు, మాణిక్యమ్మల ఘాట్ వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులు అర్పించారు. దీనికి ముందు మిగతా 2లో..

# యువతిపై గ్యాంగ్‌రేప్‌కు యత్నం

- అరుపులు విని కాపాడిన ములకనాపల్లి గ్రామస్తులు
- ఐదుగురు యువకులను దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలింపు

కెరటం న్యూస్, దుమ్ముగూడెం ప్రతినిధి-జనవరి 7:

ఓ గిరిజన యువతిని అయిదుగురు యువకులు అత్యాచారానికి ప్రయత్నించిన సంఘటన దుమ్ముగూడెం మండల పరిధి పెద్ద బండిలో గ్రామ సమీపంలో గల అడవిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటన మిగతా 2లో..

## మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు

# పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

పనులు మొదలు పెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సుమారు రూ.70 కోట్లతో ఈ పనులుపూర్తి చేస్తే వచ్చే సీజన్ లోనే వైరా ప్రాజెక్టు, లంకసాగర్, బేతుపల్లి పరిధిలో ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉందన్నారు. ఇటీవల గండుగుల పల్లిలో జరిగిన సమావేశంలో సమీక్షించిన అంశాలను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల తీసుకెళ్లగా.. సంబంధిత పనులను దశల వారీగా ప్రాధాన్య తను బట్టి పూర్తిచేసి మే నెలాఖరు కల్లా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. యాతాలకుంట భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్ కు ఈ సీజన్ లోనే సాగునీరు అందించే అవకాశం ఉందని తుమ్మల తెలిపారు. సీతారామ కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే నెలాఖరు కల్లా అన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు.ఏన్కూరు వద్ద కాలువ పనులు పూర్తి చేస్తే..అక్కడి నుంచి వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ కలిపే పనులు చేపట్టవచ్చని ..ఈ పనులకు సంబంధించి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. ఈ పనులు పూర్తయితే..సీతారామ ద్వారా నీరు ఎన్నెస్పీ ఆయకట్టుకు నీరు అందించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. లింకు కెనాల్ పనులు పూర్తి చేస్తే..వైరా జర్వాయర్ తోపాటు లంకాసాగర్ కు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. సత్తుపల్లి ట్రంకు కెనాల్ కు సంబంధిచి భూ సేకరణకు చెల్లించాల్సిన రూ.12కోట్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ నిధులు చెల్లించి వెంటనే పనులు చేపడితే యాతాలకుంట ట్రంకు పనులు పూర్తి చేయవచ్చని సూచించారు. అదేవిధంగా పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలేరు టన్నెల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు సైతం నీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులకు సూచించారు. పై పనులన్నీ పూర్తి చేస్తే వైరా రిజర్వాయర్ కింద లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య సలహాదారుగా

# ఖమ్మం జిల్లా వాసి

(మొదటిపేజీ తరువాయి..)

ఉద్యోగం చేస్తున్న సమ యంలోనే అమెరికాలోని నార్త్ కరోలినా విశ్వవిద్యాల యంలో క్యాన్సర్ నిర్మూలన అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రస్తుతం దిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఉన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో రెండేళ్ల పాటు సలహాదారుగా బాధ్యతలు తీసుకోను న్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారుగా కార్తీక్ నియామకం పట్ల అతని బంధువులు, ఖమ్మం జిల్లా వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# యువతిపై గ్యాంగ్‌రేప్‌కు యత్నం

(మొదటిపేజీ తరువాయి..)

వివరాల్లోకెళ్తే మండల పరిధి చిన్ననాల్లపల్లి గ్రామానికి చెందిన ఓ గిరిజన యువతి చర్ల మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన తన సన్నిహితుడైన ఓ యువకుడు అదే గ్రామానికి చెందిన మరో నలుగురు యువకులు ఆటోపై ఆదివారం రాత్రి పెద్ద బండి రేవు గ్రామం మీదుగా ముల్కనాపల్లి గ్రామం వైపు వెళ్లారు. ఈ క్రమంలో పెద్ద బండి రేవు గ్రామం దాటిన తర్వాత అడవిలో ఆటో ఆపి యువతిని ఆటో దింపి అత్యాచారం చేయడానికి సమీప అడవిలోకి లాకెళ్తుండగా దీన్ని ప్రతిఘటించిన ఆ యువతి గట్టిగా కేకలు వేసింది. ఈ క్రమంలో ములకనాపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు యువతి కేకలు విని ద్విచక్ర వాహనాలు ఆపి ఆ ప్రదేశానికి వెళ్లి చూడగా యువతి మరో అయిదుగురు యువకులు కనిపించడంతో ఇక్కడ ఏదో జరగరని జరుగుతుందని వారు అనుమానపడ్డారు. ఏడుస్తున్న యువతిని ఏం జరిగిందని తెలుసుకోగా తనను ఆటో మీద బలంగా తీసుకువచ్చి అడవిలోకి లాక్కెళ్ళి మానభంగం చేయాలని ప్రయత్నించారని ఆ యువతి వారితో తెలపడంతో వారికి దేహశుద్ధి చేసిన ములకనాపల్లి గ్రామస్తులు యువతిని ఆ ఐదుగురు యువకులను పెద్ద బండి రేవు గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలకు అప్పగించారు. యువతి కుటుంబ సభ్యులకు దుమ్మగూడెం పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు హుటా హుటిన పెద్ద బందిరేవు చేరుకుని యువతి ద్వారా జరిగిన సంఘటన వివరాలు తెలుసుకున్నవారు ప్రయత్నించిన యువకులను దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ కి తరలించి పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. అత్యాచార ప్రయత్నం చేసిన యువకుల వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణపై నిజంగా ప్రేమ ఉంటే

# సోనియాపై పోటీ చేయొద్దు





(మొదటిపేజీ తరువాయి..)

గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భట్టి దంపతులు శివుడికి ప్రత్యేక పూజలు చేసి మొక్కు లు చెల్లించుకున్నారు. ఆలయం విస్తరణ కోసం దేవా దాయ ధర్మా దాయశాఖ అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం చర్చించారు. గుడి బయట కళ్యాణమండపం డార్మెంటరీ స్నానాల ఘట్టం నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం స్థానిక విలేకరులతో 30 రోజులు పూర్తి చేసుకున్న ప్రజాపాలన గురించి ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ఏటీఎం లాగా మారిందని ప్రధాన మంత్రి మోడీ, హెూం మంత్రి అమిత్ షా లు తెలంగాణకు వచ్చిన సందర్భంగా ప్రతిసారి వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో దోపిడీ జరిగిందని కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఏజెన్సీలు ఇచ్చిన సమాచారం ప్రకారమే మోడీ, అమిత్ షా లు మాట్లాడిన వారు కాళేశ్వరం దోపిడి గురించి పూర్తి సమాచారం ఉన్న ప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిం చారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి కు మ్మకు కావడం వల్లనే కాళేశ్వరం పై కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కాళే శ్వరం ప్రాజెక్టు పై జరిగిన దోపిడి గురించి సిబిఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్న రాష్ట్ర బిజెపి నాయకులు వారి కేంద్ర నాయకత్వానికి ఆ విషయమే చెప్పాలని అన్నారు. కేంద్రంలో ఉన్న సిబిఐ ఇతర దర్యాప్తు సంస్థలు ప్రధానమంత్రి మోడీ, హెూం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో పనిచేస్తాయి కాబట్టి తాము సిబిఐ విచారణకు కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించడానికి సిద్ధమవుతున్నట్లు చెప్పారు. ఇవన్నీ విషయాలు తెలిసినప్పటికీ రాష్ట్ర బిజెపి నాయకులు బాధ్యత లేనట్టుగా నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదని చురకలు వేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షల నగదు జమ, నోట్ల రద్దు సమయంలో బయటికి తీస్తానన్న నల్లధనం ఏమైందని వీటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మోసం మోసమని బతికే బిజెపి లాగా కాంగ్రెస్ వ్యవహరించదని అన్నారు.

### పారదర్శకంగా జవాబుదారీగా ప్రజాపాలన..

రాష్ట్రంలో చిన్న భిన్నంగా ఉన్న పాలన వ్యవస్థను గాడిలో పెట్టి జవాబుదారి పాలన అందిస్తున్నామని చెప్పారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఉద్యోగులు 21వ తారీకు వరకు జీతాలు తీసుకున్న దుస్థితి నుంచి మొదటి వారంలోనే జీతాలు ఇచ్చే ఆర్థిక స్థితికి మెరుగు పరిచామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అరాచకత్వంపై శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు ఆర్థిక పరిస్థితులపై వాస్తవాలు చెప్పామని వివరించారు. విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా జెన్కో, ట్రాన్స్ కో, డిస్కోలో ఉన్న అప్పులను బయట పెట్టడం తో పాటు వ్యవసాయ శాఖలో సమీక్ష చేసి ప్రజలకు జవాబుదారీగా భూసార పరీక్షలు పెంచి రైతులకు అధికార యంత్రాంగాన్ని అందుబాటులో ఉండే విధం గా సమయాత్తం చేశామన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ పేరిట లక్ష కోట్ల రూపాయలు అప్పు తెచ్చి అధోగతి పాలు చేసిన కాళేశ్వరం గురించి వాస్తవాలను బయట పెట్టి జ్యుడీషియల్ విచారణకు సిద్ధమయ్యామని చెప్పా రు. మిషన్ భగీరథలో జరిగిన అవకతవకలపై నివేదిక తయారవుతున్నదని త్వరలో బయట పెడతామని వెల్ల డించారు. పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేసి రాష్ట్ర ప్రజ లకు అతి పెద్ద సవాల్ గా మారిన డ్రగ్స్ నిరోధానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆ శాఖకు కావాల్సిన నిధులను మంజూరు చేశామని తెలిపారు. 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి ఇప్పటి వరకు 6.50 కోట్ల మహిళలకు లబ్ధి కలిగించామని చెప్పారు. ఆరోగ్య శ్రీ సాయాన్ని పది లక్షల రూపాయలకు పెంచి పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. విద్యా, వైద్య ఉపాధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామ ని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రణాళిక సంఘాన్ని తిరిగి పునరుద్ధరణ చేసి, ఆ శాఖకు సీని యర్ ఐఏఎస్ అధికారిని సెక్రటరీగా నియమించాని చెప్పారు. ఆర్దిక వనరులను సక్రమంగా ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే వెచ్చిస్తా మన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని, పైరవీలు, ప్రశ్న పత్రాలు లీకు కాకుండా పకడ్బందీగా టిఎస్పిఎస్సి ద్వారా పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. నిరుద్యోగ యువతకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అనుగుణంగా పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ రంగంపై లోతైన అధ్యయనం చేసి ఇంక్లూసివ్ గ్రోత్లోకి ప్రజలను తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ఒత్తిడి లేని పాలన అందిస్తామని చెప్పినట్టుగానే చేస్తున్నామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు కఠినంగా వ్యవహరించడమే కాకుండా ప్రజల ధన మాన ప్రాణాలు కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా గుర్తించి అందుకు తగ్గట్టుగా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పైరవీకారులు, తాబేదారులకు తావు లేకుండా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా 30 రోజులు ప్రజాపాలన అందించిం దని వెల్లడించారు. ప్రజలు ఇచ్చిన ఈ పదవులను హెూదాగా కాకుండా బాధ్యతగా స్వీకరించి పారదర్శ కంగా జవాబుదారీగా ప్రజాపాలన అందిస్తున్నట్లు చె ప్పారు. ఆరు గ్యారెంటీల హామీల అమలుకు ప్రజా పాలన ద్వారా దరఖాస్తులను స్వీకరించామన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించామని, ప్రభుత్వ యూనివర్సి టీలను బలోపేతం చేసి విద్యార్థులందరికీ ప్రపంచీకర ణలో భాగంగా పెరుగుతున్న పోటీ తత్వాన్ని ఎదుర్కొనే విధంగా వృత్తిపరమైన కోర్సులు తీసుకురావడానికి ఆ లోచన చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో స్కిల్ డెవ లప్మెంట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని చెప్పారు. ఈ మీడియా సమావేశంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఉన్నారు.

## భావజాల రంగంలో వర్గ పోరాటం

# ఉధృతం చేయాలి



- మౌళిక సూత్రాలపై రాజీ విధ్వంసంకు దారి తీస్తుంది
- ఆదివారం అధ్యయనంలో వైరా స్టడీ సర్కిల్ 15 వసంతంలోకి
- వైరా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు బొంతు రాంబాబు

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

భావజాల రంగం లో వర్గ పోరాటం ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని వైరా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా జరిగే వైరా స్టడీ సర్కిల్ 15 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన కార్యక్రమంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ మౌలిక సూత్రాలు పై రాజీ లేకుండా భావజాల రంగంలో వర్గ పోరాటం కొనసాగించాలని అన్నారు. ప్రపంచ పెట్టుబడిదారీ విధానం పర్యావరణ సంక్షోభం తోపాటు ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం పెంచి మనుషుల్లో విలువల సంక్షోభం భయపెడుతున్న స్థితికి తెచ్చింది అన్నారు. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ తన దోపిడీని, అందుకోసం తన అధికారాన్ని కొనసాగించడానికి సాంస్కృతిక ఆధిపత్యాన్ని ఒక ప్రధాన సాధనంగా వాడుతున్నది అన్నారు. సనాతన ధర్మం పేరుతో తిరోగమన భావాల వైపు ప్రజలను ఆకర్షించడానికి తీవ్ర ప్రయత్నం జరుగుతున్నది అని అన్నారు, వైరా స్టడీ సర్కిల్ పదుల సంఖ్యలో పుస్తకాలను సమిష్టి అధ్యయనం చేసింది అన్నారు ప్రపంచీకరణ ప్రవైటీకరణ యుగం లో కార్పొరేట్ సంస్కృతి కి వ్యతిరేకంగా శ్రామిక వర్గం పోరాటం ఉధృతం చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, మందడపు రామారావు, నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు, గుత్తా రాధాకృష్ణ, ప్రేమ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంప్

# విజయవంతం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం నగరంలోని వర్తక సంఘం భవనంలో ఆదివారం ఆయుర్ రక్ష ఆయుర్వేదిక్ హాస్పటల్ మరియు కేరళ పంచకర్మ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ లో డాక్టర్ పూజిత, డాక్టర్ పి రవీంద్ర, డాక్టర్ ఎమ్ దుర్గాభవానిలు పాల్గొన్నారు. దాదాపు 600 మంది ఈ క్యాంపుకు హాజరయ్యారు. ధీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలను బట్టి చాలా వరకు ఉచితం గానే మందులు అందించడంతో పాటు వైద్య సలహాలు ఇవ్వడం జరిగిందని ఆయుర్ రక్ష ఆయుర్వేదిక్ హాస్పటల్ వైద్యురాలు డాక్టర్ పూజిత తెలిపారు. ఈ వైద్య శిభిరం ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం. ప్రజలలో ఆయుర్వేద, పంచకర్మ చికిత్సల పట్ల అవగాహన కల్పించి ఈ చికిత్సల ద్వారా దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేద చికిత్సతో కలగే లాభాల గురించి తెలియ జేయడం జరిగిందన్నారు. తమ ఆయుర్వేద హాస్పటల్ నందు నిపుణులైన కేరళ థెరపిస్టులతో వివిధ రకాల చికిత్సలు అందుబాటు లో ఉన్నట్టు డాక్టర్ పూజిత తెలిపారు.





## నూతన ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన గిరిజన సంఘం నాయకులు

కెరటం న్యూస్ ప్రతినిధి గార్ల మండలం

గార్ల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జీనత్ కుమార్ ని తెలంగాణ గిరిజన సంఘం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి చిరు జ్ఞాపకంగా పుస్తకాన్ని బహుకరించారు. శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో తెలంగాణ గిరిజన సంఘం మండల నాయకులు ఎస్సై జీనత్ కుమార్ ను కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు మాళోత్ శాంతికుమార్, భూక్య. హరినాయక్ వెంకట్. భూక్య.పూల్ సింగ్, బాదవత్.ఉశీను,వీరన్న, శీను,రవి పాల్గొన్నారు.



## గడపగడపకు అయోధ్య శ్రీ సీతారాముల అక్షింతలు!

కెరటం న్యూస్ ప్రతినిధి గార్ల మండలం

గార్ల మండలం, జీవంచిపల్లిలో అయోధ్య రామమందిర నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు అయోధ్య రాముల వారి అక్షింతలను పంపిణీ చేశారు. ఏళ్ల చరిత్ర గల అయోధ్యలో నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవ నేపథ్యంలో గ్రామంలో గార్ల మండల బీజేవైఎం అధ్యక్షుడు ఎడ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ యువతతో కలిసి ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు ప్రతి ఇంటికి అందజేశారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు ఎడ్ల రాజశేఖర్ ,మరియు వడ్డేపల్లి మహేష్, నేలం సాయి, సలవాది సందీప్, గద్దపాటి నరసింహారావు, రావూరి ప్రశాంత్, విజయ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి అయోధ్య శ్రీ సీతారాముల అక్షింతలు పంపిణీ

కెరటం న్యూస్ ప్రతినిధి గార్ల మండలం

గార్ల పట్టణంలోని 3వ, 4వ వార్డులలో అయోధ్య రామమందిర నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు అయోధ్య రాముల వారి అక్షింతలను పంపిణీ చేశారు. ఏళ్ల చరిత్ర గల అయోధ్యలో నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవ నేపథ్యంలో గార్ల మండల కేంద్రంలో అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో గ్రామ యువతతో కలిసి ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు ప్రతి ఇంటికి అందజేశారు. ఈకార్యక్రమంలో మెరుగు రమేష్, మెరుగు రమ్యశ్రీ, కత్తి కోటేష్, జంపాల కార్తీక్, తాటి కోటేశ్వరి, పసుపులేటి నాగమణి వల్లపుదాసు వెంకటేశ్వర్లు, సునిత తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో
# భట్టికి ఘన సన్మానం

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖా మాత్యులు గా గౌరవ మాన్యశ్రీ మల్లు భట్టి విక్రమార్క బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మధిర కు వచ్చిన సందర్భంగా మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి కుమార్ ఆధ్వర్యంలో తొండల గోపవరం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా గజమాల దుశాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ నిడమానూరు వంశీ తొండల గోపవరం గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ తోర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కాసిబోయిన శ్రీనివాసరావు షేక్ కన్నా సాహెబ్ సాయిపురం గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల వెంకటరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు నల్లమల బాబురావు కాశిబోయిన లక్ష్మన్ బాబు వీర్ల వెంకయ్య పెసర మలి వెంకటేశ్వరరావు వేల్పుల ప్రవీణ్ అయిలపోగు దాసు నాగేశ్వరావు వేల్పుల సాంబయ్య వేల్పుల సత్యనారాయణ మల్లారెడ్డి కాశి బోయిన నరసింహారావు షేక్ ఉద్దండు వుప్పెల్లి నాగేశ్వరరావు గోళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.



# మధిర సేవా సమితి చిరు సత్కారం

ఆదివారం మధిర క్యాంప్ ఆఫీసులో ఆశీస్సులయిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శాలువా, మేమెంటోతో చిరుసత్కారం చేసినారు. సన్మాన కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు మిరియాల కాశి విశ్వేశ్వరరావు, వందనపు శ్రీనివాసరావు, యర్రా లక్ష్మణ్, కోమటి సుధాకర్, ప్రసాదు, దొడ్డా వెంకటనారాయణ పాల్గొన్నారు.

## చిత్ర యూనిట్ సభ్యులను అభినందించిన
# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి



మధిర సినిమా విశేషాలు మధిరలోని ఖాజీపురం గ్రామానికి చెందిన యువ దర్శకుడు ఎ.ఆర్.సమీర్ రచన, దర్శకత్వంలో రూపొందించబడిన "బాబు గాడి జాబు" చిత్రంను ఏఆర్ సమీర్ టాకీస్ యుట్యూబ్ ఛానల్ లో విడుదల చేసి చిత్ర బృందంను అభినందించిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ చిత్రంలో రాయన్నపేట గ్రామానికి చెందిన యువనటుడు దంతాల ప్రవీణ్ కుమార్ అలియాస్ ప్రవీణ్ చిన్నా, నెమలి శ్యామ్, గంగవరపు దేవా, ప్రత్తిపాటి మల్లన్న, మధిర ఆర్.కె.ఫౌండేషన్ ఛైర్మన్ దోర్నాల రామకృష్ణ, ఎస్.ఎన్.ఆర్ బ్యాటరీస్ ఛైర్మన్ షేక్.అక్రమ్, ఎ.ఆర్.సమీర్, వై.అనంత్ రామిరెడ్డి, పెనుగొలను సాయిబాబు, గోసవీడు అంజి, వెల్లంకి ఉదయ్, కె.ధనుష్, స్టార్ ఫోటో స్టూడియో నాగుల్ మీరా, మాటూరు గోపి, కిరణ్, మధిర ప్రజాపాలన రిపోర్టర్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్, ఆదిములపు పుల్లారావు, బంకా వినయ్, బత్తుల రవీంద్ర, ఆళ్ళపాడు వెంకటేష్ నటించారు. తన బాల్యం నుండే ఒక మంచి రైటర్/డైరక్టర్/యాక్టర్ అవ్వాలన్న లక్ష్యంతో మధిర పరిసర ప్రాంతాల్లోనే మధిర ప్రాంత నటులతోనే ఇప్పటికీ దాదాపు 40కి పైగా షార్ట్ ఫిలింస్ 04 ఇండిపెండెంట్ ఫిలింస్ తీసానని మధిర నుండి తాను తీసిన పలు చిత్రాలకు అంతర్జా తీయ,రాష్ట్ర,జిల్లా స్థాయి అవార్డులను కూడా అందుకోవటం జరిగిందని, యుట్యూబ్ లోనూ తన చిత్రాలకు ప్రేక్షకుల నుండి మం చి స్పందన లభిస్తుందని ప్రస్తుతం తక్కువ బడ్జెట్‌లో ఒక మంచి సినిమాను రూపొందిం చి సినీ పరిశ్రమకు దర్శకుడిగా పరిచయమవ్వటానికి నిర్మాతను వెతికే ప్రయత్నంలో ఉన్నానని సినిమానే నమ్ముకొని ఎన్నో సంవత్సరాలుగా కష్టపడుతున్న తనకు తమ వంతుగా సినీ పరిశ్రమలోకి వెళ్ళేందుకు తన కు ఏదైనా సాయం చేయవలిసిందిగా భట్టి విక్రమార్కని ఎ.ఆర్.సమీర్ కోరటం జరిగింది. ఈ చిత్రం ప్రేక్షకులకు ఆద్యాంతం మంచి వినోదంతో పాటుగా యువతకు మంచి సందేశాన్నిస్తుందని అందరు తప్ప కుండా మన మధిర, తిరువూరు పరిసర ప్రాంతాల్లో మన ప్రాంతీయ నటులతో రూపొందించబడిన మన ఈ చిన్న లోకల్ సినిమాని చూసి లైక్ షేర్ సబ్స్క్రయిబ్ చేసి తమవంతు సపోర్ట్ ను కొత్తటాలెంట్‌కు అందించవలిసిందిగా చిత్రబృందం కోరారు.

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఖమ్మం, జనవరి 7, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్లో కిరాయికి నివాసముంటున్న మాపై కొందరు దుండగులు దాడి చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని షేక్ సమీరా అన్నారు. ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో షేక్ సమీరా మాట్లాడుతూ... గట్టయ్య సెంటర్లోని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజుకు చెందిన ఇంటి నెంబర్ 15-16-152 లో గత ఐదు సంవత్సరాలుగా కిరాయికి నివాసముంటున్న మాపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్తఫా అనుచరులు శనివారం సాయంత్రం ఇంటిపై దాడి చేసి వస్తువులన్నీ బయటపడేసి మమ్ములను కొట్టారని ఆరోపించారు. నా భర్త అబ్బాస్ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారని, భర్త లేని సమయంలో దాడి చేశారని ఆరోపించారు. ఇట్టి విషయమై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారని తెలిపారు. జిల్లా అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో రషీద్, మహబూబీ, షేక్ అబ్దుల్ పాషా, ఎస్.కె నాగూర్ ఇమామ్ పాషా, జమాల్ బి, అతిమా, రసూల్ బి, రజియా, ఖాసిం, మస్తాన్, బిఆర్ఎస్ నాయకురాలు షేక్ షకీనా తదితరులు పాల్గొన్నారు.







## లిమ్రా బర్త్ డే వేడుకలలో పాల్గొన్న
# ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి

కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి

కొణిజర్ల మండలం అమ్మ పాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ గాలి పాషా చిన్న కుమార్తె లిమ్రా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కొనిజర్ల మండల అయ్యప్ప స్వామి ట్రస్ట్ చైర్మన్ మూడు సిద్దు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమోతు లక్ష్మయ్య,కోసూరి పెద్ద శ్రీను, కొనగంచి మోసే, పెరికి రామారావు, కోసూరి నాగ, షేక్ సలీం, చవగాని నాగేశ్వరరావు, షేక్ యాకూబ్ పాషా, షేక్ మౌలానా, కనగంటి సత్యం, షేక్ ఉస్మాన్, ఖాదర్బాబు, గాలిబ్, వీరేందర్, లాల్ కృష్ణ, గురుమూర్తి, జాని మీయ, తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేసిన ఉపాధిహామీ ఉద్యోగుల జేఏసీ

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

ఉపాధి హామీ పథకం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ జేఏసీ నేతలు జానకిరామి రెడ్డి, దారా సుధాకర్, రేలచర్ల అనిల్ కుమార్ లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో పే స్కేల్ ఫైల్ ఫైనాన్స్ సెక్షన్ లో ఆగిపోయిన విషయాన్ని సార్ కి గుర్తు చేయటం జరిగింది. 18 ఏళ్లుగా కష్టపడుతున్నామని, తమరి ప్రజా ప్రభుత్వమే ఈజీఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలనీ కోరటం జరిగింది. వినతిపత్రం పరిశీలించి ఉపాధి ఉద్యోగుల సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఉద్యోగులు పాల్గొన్నారు.




## మతిస్థిమితం లేని యువతిని కాపాడిన మధిర టౌన్ ఎస్ఐ రాజేష్, ఆర్కే ఫౌండేషన్

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర వైయస్సార్ సర్కిల్ (ట్రెండ్స్) ఎదురుగా రాత్రి రెండు గంటల సమయంలో మతిస్థిమితం లేని యువతి రైలు దిగి ఎటు వెళ్ళాలో తెలియక రోడ్డుపై కూర్చోవడంతో అర్ధరాత్రి 2 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మధిర టౌన్ ఎస్ఐ రాజేష్ ఆమె దయనీయ పరిస్థితి గమనించి ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ సహకారంతో అనాథ ఆశ్రమానికి తరలించి తదుపరి తమ బంధువుల ఆచూకీ తెలుసుకొని వారికి సమాచారం అందించి ఈరోజు వారి తల్లిదండ్రులకు గుర్రం సునీత 25 అనే యువతిని అప్పగించడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మతిస్థిమితం లేక భర్త పాపను వదిలి నెల రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిన సునీత ఆచూకీ తెలియజేయడంతో సంతోషంతో యువతిని హక్కున చేర్చుకోవడంతో పలువురికి కంటతడి పెట్టించింది. అత్యంత దుర్భర పరిస్థితులలో రోడ్డుపై దయనీస్థితిలో కనపడిన యువతి సునీతను అత్యంత బాధ్యతతో ఆర్కే ఫౌండేషన్ వారికి అప్పగించి తదుపరి వారి బంధువులకు కూడా సమాచారం అందించడంతో మధిర పట్టణ ప్రజలు మధిర టౌన్ ఎస్సై రాజేష్ ని మరియు ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ లను అభినందించారు.

# డిప్యూటీ సీఎం పేరున క్రికెట్ కప్ నిర్వహించడం సంతోషకరం..

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క పేరున జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీసీఎం క్రికెట్ టోర్నమెంట్ను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసేందుకు యువత ముందుండాలన్నారు నేటి యువతరమే రాష్ట్ర అభివృద్ధికి కారకులని అభివర్ణించారు యువకులు క్రీడలతో పాటు రాజకీయాలను సైతం రాణించాలని ఆకాంక్షించారు క్రీడా పోటీలను బట్టి పేరును నిర్వహించడం అభినందనీయమని క్రీడాకారులకు అండగా అండగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ లింగం రేణుక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, బొప్పారం గ్రామ సర్పంచ్ షేక్ గౌస్యబి , పందిళ్ళపల్లి ఎంపిటిసి ఓర్సు వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు ఇనుకుల్ల నాగసూరారెడ్డి, వాక వీరారెడ్డి బందెల నాగార్జున, ఇనుకుల్ల బ్రహ్మారెడ్డి , లింగం రాధాకృష్ణ కూరపాటి రామ్మోహన్ రాజు, షేక్ ఆదం సాహెబ్, చట్టు వెంకటేశ్వర్లు సింగారపు మల్లి, క్రీడాకారులు సిపిఐ నాయకులు మండే కృష్ణయ్య, మండల కాంగ్రెస్ నాయకులు షేక్ పాషా, వేముల వెంకటేష్, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# భట్టిని కలిసిన 'పే బ్యాక్ టు ది సొసైటీ' సభ్యులు



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని క్యాంప్ ఆఫీస్ నందు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను పే బ్యాక్ టూ ది సొసైటీ సభ్యులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా "పే బ్యాక్ సొసైటీ"సభ్యులు మల్లు భట్టి విక్రమార్కకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ వ్యస్థాపకులు జంలక్ష్మణరావు, జమ్మి జైపాల్, సిహెచ్ కనకయ్యలు మాట్లాడుతూ... డా బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన, సామాజిక మార్పు కోసమే పేద ఇంజనీరింగ్, వైద్య విద్యార్థులకు సొసైటీ సభ్యులు గత ఎనిమిది సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ బడులు కళాశాలల్లో నాణ్యమైన విద్య వైద్యాన్ని అందించాలని కోరుతూ అలాగే ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లోనే కాక, శాసనసభ నియోజకవర్గ హెడ్ క్వార్టర్లలో కూడా డా బి ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మా జ్యోతిరావు పూలే పేర్లతో సెంట్రల్ డిజిటల్ లైబ్రరీలు మరియు మీటింగ్ / ఫంక్షన్ హాల్స్ ని ఏర్పాటు చేయాలని, ఎస్సీ ఎస్టీ అడక్వసి జీవో నెంబర్ 2 ని రద్దు చేస్తూ జీవో నెంబర్ 5 ని అమలు చేయాలని కోరామని,ఈ విషయంపై డిప్యూటీ సీఎం భట్టి సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నాగేశ్వరరావు, డా సుబ్బారావు, మామిడి నారాయణ, డి పుల్లయ్య, ఎన్.శంకర్, కొచ్చెర్ల శ్రీనివాస్,రిపోర్టర్ పప్పుల వేణుగోపాల్, జంగం జయాకర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శివకృష్ణ,బి మోహన్ రావు, కే నవీన్, వి ప్రవీణ్ కుమార్, ఎన్ రవీందర్, జె ఏసుదాస్, డి వై రత్నం, పి శ్రీనివాస్ ఇన్నయ్య, రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం

## తోటి స్నేహితునికి వైద్య ఖర్చులు నిమిత్తం 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం

కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి

పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గల మినీ స్టేడియంలో ప్రతి రోజు క్రికెట్ ఆడే క్రీడాకారులు కల్లూరు పోలీసులు వారి తోటి ఉద్యోగులు కలిసి ప్రతిరోజు క్రికెట్ మిని స్టేడియంలో క్రికెట్ ఆడుతూ ఉంటారు. ఇది ఇలా ఉండగా డిసెంబర్ 31 వ, తారీకు న తన క్రికెట్ క్రీడాకారుడు బానోతు ఉపేందర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో ,విషయం తెలుసుకున్న కల్లూరు పోలీసులు, తోటి ఉద్యోగులు, వారి స్నేహితులు, మండల పరిధిలోని కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన భానోత్ ఉపేందర్ కు రోడ్డు ప్రమాదంలో కాలు విరగడం తో విషయం తెలుసుకున్న తన తోటి క్రికెట్ క్రీడాకారులు, (కల్లూరు పోలీసులు) తోటి ఉద్యోగులు,వైద్య ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి స్నేహభావాన్ని చాటుకున్నారు. అందులో భాగంగా ఉపేందర్ కోల్కునేంత వరకు తోటి స్నేహితుల సహాయం అన్నివేళలా ఉంటుందని వారు తెలిపారు . విషయం తెలుసుకున్న కొంతమంది కల్లూరు పోలీస్ వారికి ,తోటి ఉద్యోగులకు , వారి మిత్ర బృందానికిహర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పోలీసులు, తోటి ఉద్యోగులు, క్రికెట్ క్రీడాకారులు, వారి మిత్రబృందం ,తదితరులు పాల్గొన్నారు.

